keratam.in www.digital.keratam.in

కెరటం

మంగళవారం, 16 మే 2023 పేజీలు 08

సమస్యల కోసం పోరాడే వారికి

## అవకాశం ఇవ్వండి



3

# వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- వ్యవసాయ రంగాన్ని విద్యగా ఎంచుకోవడం దేశ ప్రగతిలో భాగస్వాములం కావడమే
- నేను కూడా ఎంఎస్సీ అగ్రికల్చరల్‌లో గోల్డ్ మెడలిస్ట్ సాధించా
- రాష్ట్ర రావణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రూ.7.35 కోట్లతో అన్ని హంగులతో వసతి గృహం ఏర్పాటు..
- వ్యవసాయ కళాశాల బాలికల హాస్టల్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ
- విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన మంత్రి పువ్వాడ
- వ్యవసాయ విద్యను ఎంపిక చేసుకున్న విద్యార్థులకు మంత్రి అభినందన



**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యాబోధన, మౌలిక సదుపాయాల కల్పన, పరిశోధన, విస్తరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదాని రాష్ట్ర రావణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధ వ్యవసాయ కళాశాలలో రూ.7.35 కోట్లతో రెండు అంతస్తులతో అన్ని వసతులు సౌకర్యాలతో 55 గదులతో నూతనంగా నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖముఖీలో వారు మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యను ఎంపిక చేసుకున్న విద్యార్థులను మంత్రి అభినందించారు. వ్యవసాయ రంగాన్ని విద్యగా ఎంచుకోవడం దేశ ప్రగతిలో భాగస్వాములం కావడమే అని, మనం చేస్తున్న సేవ దేశానికి చేస్తున్న సేవ లాంటిది అని, దేశాన్ని కాపాడే సైనికుడికి కూడా అన్నం పెట్టే విద్యను మనం చేస్తున్నమని అన్నారు. తాను కూడా ఎంఎస్సీ అగ్రికల్చరల్‌లో గోల్డ్ మెడలిస్ట్ సాధించిన విషయం గుర్తు చేశారు. వ్యవసాయం పై ఎంతో మక్కువతో ఈ రంగాన్ని ఎంచుకున్నానని, వ్యవసాయ పట్టభద్రుడనైన నేను నేడు ఈ కళాశాలకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్నారు. మంత్రి హెూదాలో వ్యవసాయ కళాశాలలో ఇంత మంచి కార్యక్రమం నా చేతుల మీదగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 30ఏళ్ల క్రితం అగ్రికల్చరల్ కోర్స్‌ను ఎంపిక చేసుకున్నపుడు నా స్నేహితులు కొందరు వొద్దు అన్న సందర్భాలు ఉన్నాయని, నాకు ఉన్న ఇష్టం మక్కువతో వ్యవసాయం పీజీ పూర్తి చేయడం గర్వంగా అనిపించిందన్నారు. వ్యవసాయంలో విస్తరణ జరగాలని అప్పుడే అనేక కల్పనలు చేయడం జరిగిందని, అది బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేసి చూపించారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని కేసీఆర్ విస్తరించారని రైతులకు అనేక సదుపాయాలు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు, అందిస్తూ రైతు బంధు, రైతు భీమా సదుపాయాలు కల్పించి వ్యవసాయాన్ని కన్న బిడ్డలా చూసుకుంటున్నారని వివరించారు. కోట్లు రూపాయలను వ్యవసాయ విస్తరణ అధికారుల చేతుల మెదగ రైతులకు అందిస్తున్నారని, వ్యవసాయ విద్యార్థులుగా అంతకంటే ఏం కావాలని, ఇది మనకు గర్వకారణం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసిన విషయం గుర్తు చేశారు. వ్యవసాయ విద్యార్థుల సౌకర్యార్థం.. సుమారు రూ.7.35 కోట్లతో అత్యాధునిక హంగులతో వసతి గృహం నిర్మించడం జరిగిందన్నారు. వ్యవసాయ విద్యను ఇష్టంతో పూర్తి చేసి మంచి వ్యవసాయ అధికారులుగా మారి రైతులకు తమ అమూల్యమైన సలహాలు సుచనలు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చెందేలా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డీఎస్ఏ జల్ల శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ హుస్సేన్, ప్రొఫెసర్ గోపాల కృష్ణ మూర్తి, విద్యుత్ ఎస్ఈ రమేష్, ఎస్టేట్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.





## రేపు పాలిసెట్ పరీక్ష

- ఒక నిమిషము లేట్‌గా వచ్చినచో పరీక్ష హాల్‌లోకి అనుమతి లేదు
- జిల్లా కోఆర్డినేటర్, కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగముని నాయక్

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

పాలిసెట్-2023 పరీక్ష ఈ నెల 17న ఉదయం 11.00 నుండి మధ్యహనం 1.30 వరకు బుధవారం నాడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కోఆర్డినేటర్, కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగముని నాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షకు సంభందించి అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, కావున అభ్యర్థులు అందరూ పరీక్ష సమయం కంటే గంట ముందుగా (10.00 గంటలకు) హాజరుకావాలని తెలిపారు. పరీక్షా సమయము 11.00 గంటలు తరువాత ఒక నిమిషము లేట్‌గా వచ్చినచో పరీక్ష హాల్ లోకి అనుమతి ఉండదు. అభ్యర్థులు అందరూ హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కాగలరని కోరారు. అభ్యర్థులు అందరూ, హెచ్బి బ్లాక్ లేక బ్లూ పెన్సిళ్ళు, పెన్నులు, ఎరేజర్లు తమతో పరీక్షకు తీసుకొని సమయానికి రాగలరని, అభ్యర్థులు అందరూ కోవిడ్ నిభందనలు పాటించాలని, హాల్ టికెట్ లో ఫోటో లేని వారు, పాస్ పోర్ట్ సైజు ఫోటో మీదా, గెజిటెడ్ ఆఫీసర్‌తో సంతకము చేయించి, తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఐడెంటిటీ (ఐడి) కొరకు ఆధార్ కార్డ్ తీసుకొని రాగలరు. పరీక్షా కేంద్రాలు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, సత్తుపల్లి, భద్రాచలంలో ఉన్నాయని, గూగుల్ లొకేషన్ యాప్ ఉపయోగించి సెంటర్లకు చేరుకోగలరని జిల్లా కోఆర్డినేటర్, కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగముని నాయక్ తెలిపారు.

## రెండవ విడత గొర్రెలు పంపిణీకి 3487 మంది లబ్ధిదారుల ఎంపిక

- వారం రోజుల్లో లబ్ధిదారుని వాటా చెల్లించు విధంగా చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో సియం కప్ క్రీడలను దిగ్విజయంగా నిర్వహించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2

## రెండవ విడత గొర్రెలు పంపిణీకి

# 3487 మంది లబ్దిదారుల ఎంపిక

- వారం రోజుల్లో లబ్దిదారుని వాటా చెల్లించు విధంగా చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో సియం కప్ క్రీడలను దిగ్విజయంగా నిర్వహించాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పలు కీలక అంశాలపై అధికారులతో సమీక్ష



**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

రెండవ విడత గొర్రెలు పంపిణీలో ఎంపిక చేసిన లబ్దిదారులు వారం రోజుల్లో లబ్దిదారుని వాటా చెల్లించు విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో రెండవ విడత గొర్రెల పంపిణికి ఎంపిక చేసిన లబ్దిదారులు మూలధన వాటా చెల్లింపు, సియం కప్ క్రీడలు నిర్వహణ, బయోమెట్రిక్ హాజరు, ధాన్యం, మక్కలు కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత గొర్రెలు పంపిణికి 3487 మంది లబ్దిదారులను ఎంపిక చేశామని, వారిలో 1631 మంది లబ్దిదారులు మూలధన వాటా చెల్లించారని, మిగిలిన 1856 మంది లబ్దిదారులు మూలధన వాటా వారం రోజుల్లో చెల్లించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు 2538 మంది లబ్దిదారుల వివరాలు ఆన్లైన్ చేశామని, మిగిలిన 949 మంది లబ్దిదారుల వివరాలు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. ఆన్లైన్ ప్రక్రియకు అవసరమైన ధృవీకరణ పత్రాలు జారీ ప్రక్రియను తహసిల్దారులు, యంపిడిఓలు, పశు సంవర్ధక అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. జిల్లాలో జరుగుతున్న సియం కప్ క్రీడలను దిగ్విజయంగా నిర్వహించాలని చెప్పారు. క్రీడలు నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడి దృష్ట్యా వాతావరణం చల్లగా ఉన్న సమయాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని చెప్పారు. క్రీడలు జరుగుతున్న ప్రాంతాల్లో అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లుతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. 22వ తేదీ నుండి జిల్లాస్థాయిలో నిర్వహించాల్సి ఉన్నందున ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. మన జిల్లా క్రీడలకు పెట్టింది పేరని, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కేంద్రాల్లో ఏర్పాట్లును పర్యవేక్షణ చేయాలని తహసిల్దారులను ఆదేశించారు. మక్కలు కొనుగోలు గురించి ప్రస్తావిస్తూ కొనుగోలుపై మార్కెఫెడ్ అధికారులు నివేదికలు అందచేయాలని చెప్పారు. జిఓ నెంబర్ 76 ప్రకారం కొత్తగూడెంలో 37, ఇల్లందులో 5 రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉన్నందున సత్వరం పూర్తి చేసి నివేదికలు అందచేయాలని డిఆర్డీ, కొత్తగూడెం ఆర్డీఓను ఆదేశించారు. కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు మున్సిపాల్టీల అభివృద్ధికి సియం ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు టెండరు ప్రక్రియ చేపట్టాలని ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రసంగపాఠం తయారు చేసేందుకు శాఖల వారిగా జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి నివేదికలు అందచేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ లైఫ్ పోస్టర్స్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గ్లాస్గోలో జరిగిన సీవోపి-26 సమావేశంలో మిషన్ లైఫ్ "లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్" కార్యక్రమమును ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు సామూహిక ఉద్యమ కార్యాచరణతో మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మిషన్ లైఫ్ పోస్టర్స్‌ను విడుదల చేసి, జిల్లా ప్రభుత్వ అధికారులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మిషన్ లైఫ్, మన పర్యావరణాన్ని, ప్రకృతి పరిరక్షణ కోసం పౌరులు, ప్రజలు సామూహికంగా చర్యలు తీసుకోవడానికి కనీసం ఒక బిలియన్ భారతీయులను చైతన్య పరచడం అనగా 80% మంది గ్రామస్తులను మరియు పట్టణవాసుల దినచర్యలను 2028 నాటికి పర్యావరణ అనుకూలంగా మార్చాలని మిషన్ లైఫ్ లక్ష్యాలను పేర్కొన్నారు మరియు పర్యావరణ అనుకూల చర్యల సాధన కోసం 7 కేటగిరీలలో 75 జీవిత చర్యల సమగ్రమైన జాబితా గుర్తించబడింది. మిషన్ లైఫ్ పై సమగ్ర చర్యలను missionlife-moefcc.nic.in websiteలో ఉంచబడ్డాయి అని తెలిపారు. మిషన్ లైఫ్ పై అవగాహన సదస్సులను అన్ని ప్రభుత్వ కార్యాలదయాలలో, వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలలో, మేజర్ గ్రామపంచాయతీలలో నిర్వహించాలని సూచించారు. దానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నోడల్ అధికారి అయిన పర్యావరణ ఇంజనీర్, టిఎస్‌పిసిబి, ప్రాంతీయ కార్యాలయం వారికి పంపించిన ఎడల వారు మిషన్ లైఫ్ ఎంవోఈఎఫ్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేస్తారు అని తెలిపారు. మిషన్ లైఫ్ పోస్టర్లను, బ్యానర్లను ఏవో ఆఫీసు దగ్గర నుంచి కలెక్ట్ చేసుకోవాలని తెలిపారు. ఈ మిషన్ లైఫ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం పై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు, బి.రవీందర్, పర్యావరణ ఇంజనీర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

- పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలి
- జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్
- అశ్వరావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శన

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని, పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ అశ్వరావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన పలు కేసుల ఫైళ్లను,పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు న్యాయం చేకూర్చి పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని సూచించారు.అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, అశ్వారావుపేట సిఐ బాలకృష్ణ, ఎస్సై రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.





## స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృతికి సంతాపం

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు, కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, కుమ్మరి రామారావు గారి మృతికి సంతాపం ప్రకటించుచు ఈ రోజు ఉదయం 10.30, గంటలకు లైబ్రరీ హాలులో, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సౌమ్యుడు, స్నేహశీలి, తన పని తాను తీసుకొని వెళ్లేవాడు అని కితావించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం న్యాయవాదులు తమ తమ విధులకు హాజరు కాకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, సాంస్కృతిక కార్యదర్శి పిట్టల రామారావు, ట్రెజరర్ సంతోష్ లాల్ సాహు, ఈ సందర్భంగా కట్కం పుల్లయ్య లక్కినేని సత్యనారాయణ, గాజుల రామ్మూర్తి, గడదేశి కాంతయ్య సింగ్ ఉపేందర్, తదితరులు ప్రసంగించారు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.





# సమస్యల కోసం పోరాడే వారికి అవకాశం ఇవ్వండి

**సమస్యల పరిష్కారం కోసం బిఎస్పీ పోరాటం**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఎదురైనా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడేది ఒక్క బీఎస్పీ పార్టీ అని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.సోమవారం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాలో పాదయాత్ర నిర్వహించి, ప్రతిరోజు వెయ్యి మందిని కలిసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఏ ఒక్క పార్టీ పోరాటం చేయడం లేదని,ప్రతీ సమస్యను భుజాన వేసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని చెప్పారు.పార్టీలను చూసి ఓట్లు వేసే రోజులు పోయాయని,అది మంచి సాంప్రదాయం కాదని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వాటిని అధికారుల దృష్టి కి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేసే వారికి ఒక అవకాశం ఇవ్వాలని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి డబ్బు మద్యం పంచి గెలవాలనుకునే వారికి ఈసారి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్,భూక్యా శంకర్, రవికుమార్, రూప్ సింగ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## "చీఫ్ మినిస్టర్ కప్" జయప్రదం చేయండి

**చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంద. మంగమ్మ**

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని అందరూ గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అందరూ ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల అధికారులకి, 15-36 సంవత్సరాలు వరకు గల యువతి యువకులు "చీఫ్ మినిస్టర్ కప్" జయప్రదం చేయాలని చుంచుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంద. మంగమ్మ తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశానుసారం "చీఫ్ మినిస్టర్ కప్ " అను క్రీడా కార్యక్రమము నిర్వహించుటకు ఈ నెల 15, 16,17 తేదీ లలో 3 రోజులు అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖో- ఖో, మొదలగు ఆటల పోటీలు నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్ఐ, ఎంఈవో లేదా గెజిటెడ్ హెడ్మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, పిఈటి టీచర్లు, మొదలైన వారితో మండల కమిటీ ఏర్పాటు చేయుట జరిగిందని తెలిపారు. చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆవరణలో ఇట్టి క్రీడా పోటీలు ఉదయం 8.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, కావున 15-36 సంవత్సరాల వరకు గల ఆసక్తి గల యువతి, యువకులు ఈ యొక్క ఆటల పోటీలు పాల్గొనుటకు రేపు అనగా 16.05.2023 ఉదయం 8.00గంటల లోపు ఆధార్ జిరాక్స్‌తో పాటు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు అందరు ఇట్టి క్రీడా పోటీలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని, ఇట్టి కార్యాక్రమం విజయవంతం చేయుటకు అందరూ సహకరించాలని కోరారు.



## పర్యావరణహిత జీవనశైలి పై అవగాహన

**శామ్, మే15(కెరటం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్‌లో ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి ప్రాంతంలో ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎంతగానో మారి ఉన్నాయని పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మన నిత్య జీవితంలోని అలవాట్లను మార్చుకోవాలన్నారు. ఇళ్ళ నుండి బయటకు వెళ్లేటప్పుడు విద్యుత్ దీపాలను బందు చేయడం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ లైటు వెలిగే వరకు వాహన ఇంజన్ ఆపివేయడం, మన కూరగాయలను పురుగుమందులు వేయకుండా మనమే పండించుకోవడం, పాడైన వస్తువులన్నీ బాగు చేయించుకొని వాడటం, ఎక్కడికైనా వెళితే మనతోపాటు ఒక స్టీల్ వాటర్ బాటిల్ తీసుకెళ్లడం, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వాడడం కొద్దికొద్ది దూరాలకు సైకిల్ వాడటం లాంటివి చేయలని సలహా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌తో పాటుగా టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ టు జి.ఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం(పర్సనల్) పి సామ్యూల్ సుధాకర్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, క్వాలిటీ మేనేజర్ శ్రీ మదనమోహన్, పర్చేస్ ఆఫీసర్ బి. మాధవ్, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఓ జి సుధాకర్ మరియు జిఎం ఆఫీస్ వివిధ శాఖల ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ అధికారి భూక్యా రవీందర్ సూచనల మేర నిర్వహించడం జరిగింది.



## డ్యూరోఫ్లెక్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ

**హైదరాబాద్, మే15(కెరటం ప్రతినిధి)**

భారతదేశపు పముఖ స్లీప్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన డ్యూరోఫ్లెక్స్, సుదీర్ఘమైన ఆరోగ్యకర జీవితాన్ని పెంపొందించడంలో నాణ్యమైన నిద్ర ప్రాముఖ్య తను సూచించే వారి మిషన్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రముఖ క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ భాగస్వామ్యం ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడంలో నాణ్యమైన నిద్ర ప్రాముఖ్యత అందరికీ అందేలా చేస్తుంది.